1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం | జనవరి 19, 2025 | www.navatelangana.com

కోతులను తరిమేందుకు
కొత్త వేషాలు


చింపాంజి మాస్క్‌తో తిరుగుతున్న వ్యక్తి

నవతెలంగాణ-సదాశివనగర్

గ్రామాల్లో కోతుల బెడద అంతాఇంత కాదు. ఇంటి తలుపుల మూయడం మరిస్తే.. ఇల్లు గుల్ల అయినట్టే. గుంపులుగా సంచరిస్తూ ఇండ్లపై, పంట పొలాలపై దాడులు చేస్తున్నాయి. ఎవరైనా బెదరగొట్టే ప్రయత్నం చేస్తే మీదకు దూకి దాడి చేస్తున్నాయి. వాటి బెడద తీర్చేందుకు ఒక్కో చోట ఒక్కొ రకంగా ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా మండలంలో పలు గ్రామాల్లో పలువురు వ్యక్తులు చింపాంజీ మాస్క్ ధరించి గ్రామాల్లో సంచరిస్తు కోతుల బెడదను కొద్దిమేర తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు.

అర్బన్ అభివృద్ధికి రూ.382 కోట్లు

నేడు మంత్రి రాక.. బహిరంగ సభ : నుడా చైర్మన్ కేశ వేణు

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అవిశ్రాంత కృషితో నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.382 కోట్లు మంజూరైనట్టు నుడా చైర్మన్ కేశ వేణు తెలిపారు. ఈ మైలురాయిని పురస్కరించుకుని నేడు ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటలకు ఎన్టీఆర్ చౌరస్తా సమీపంలోని ప్రెస్‌క్లబ్ గ్రౌండ్‌లో బహిరంగ సభ ఉంటుందని విజయవంతం చేయాలని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరుకానున్నారని, కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.


సమావేశానికి హాజరైన మున్సిపల్ కార్పొరేటర్‌లు, అధికారులు

మున్సిపల్ సమావేశం రసాభాస

- అర్థాంతరంగా సమావేశం రద్దు
- కాంగ్రెస్, బీజేపీ, మజ్లిస్, పార్టీల కార్పొరేటర్ల నిరసన

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగర పాలక సంస్థ చివరి కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. సమావేశంలో ఎలాంటి తీర్మాణాలు చేయకుండా ముగించడం పట్ల బిఆర్ఎస్, బిజెపి కాంగ్రెస్ పార్టీలకు సంబంధించిన కార్పొరేటర్లు మేయర్ నీతు కిరణ్, కమిషనర్ దిలీప్ కుమార్ చాంబర్‌ల ఎదుట బైటాయించి ఆందోళనకు దిగారు. పోలీసుల బందోబస్తు మధ్య సమావేశాన్ని అర్థాంతరంగా ముగించడంతో కార్పొరేటర్లు నిరసనకు దిగారు. ప్రధానంగా చివరి సమావేశంలో ఎలాంటి చర్చ జరగపోవడంపై కార్పొరేటర్లు మేయర్, కమిషనర్ తీరు పట్ల మండిపడ్డారు. అంతకు ముందు గత ఐదేళ్ల బల్దియా పాలనపై నివేదకను స్వయంగా మేయర్ చదివి వినిపించారు. ఈ సందర్భంగా 39 అంశాలపై సభ్యుల మద్దతుతో ఆమోదం తెలిపినట్లు ప్రకటించారు. ఐదేళ్ల కాలం సహకరించిన ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు .కాంగ్రెస్ కార్పొరేటర్లకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ గడుగు రోహిత్ ఏకంగా కౌన్సిల్లో తమను మాట్లాడనించడం లేదంటూ మేయర్ ఛాంబర్ తలుపులను బద్దలు కొట్టే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ కార్పొరేటర్లతో చాంబర్ ఎదుట బైఠాయించారు. ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ రోడ్లపై కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగించే వారిపై మున్సిపల్ సిబ్బంది, పోలీసులు వేధించడం దారుణమన, వీటిని అడ్డుకోకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. ఎలాంటి తీర్మానాలు ప్రవేశపెట్టకుండా కౌన్సిల్ సమావేశాన్ని ఎలా బహిష్కరిస్తారంటూ ప్రశ్నించారు.


సమావేశంలో మాట్లాడుతున్న మేయర్

ఎజెండాపై చర్చ జరగాలని బీజేపీ నిరసన

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చివరి జనరల్ బాడీ సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చ జరగాలని బీజేపీ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. సమావేశాన్ని అర్థాంతరంగం ముగించడంతో వారు నేలపై కూర్చుండి నిరసన తెలిపారు. బీజేపీ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ న్యాలం రాజు ఆధ్వర్యంలో కార్పొరేటర్లు నిరసన తెలిపారు. సమస్యలపై చర్చించకపోవడం సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు.

వీధి వ్యాపారుల కోసం ఎంఐఎం కార్పొరేటర్ల నిరసన

నిజామాబాద్ నగరంలోని అంగడి బజార్ లో వీధి వ్యాపారుల విక్రయాలకు కౌన్సిల్ లో తీర్మాణం చేయాలని కార్పొరేటర్లు పట్టుబట్టారు. ఎంఐఎం పార్టీకి చెందిన కౌన్సిలర్లు మేయర్ చాంబర్ ఎదుట నేలపై కూర్చుండి నిరసన తెలిపారు. నగరంలో ఫుట్ పాత్ లను కబ్జాలు చేసి దందాలు నిర్వహిస్తుంటే పట్టించుకోని మున్సిపల్, పోలీసులు వీధి వ్యాపారులపౌ జులం ప్రదర్శిస్తున్నారని నిరసన తెలిపారు. పేదలు తమ పొట్టకూటి కోసం 3యాలు చేస్తుంటే అడ్డుకోవడం ఏంటని ఆందోళన వ్యక్తం చేశారు.

గిరాకీ లేక.. పూడ గడవక
ఆటోడ్రైవర్‌ల బతుకు దుర్భరం

- ఉచిత బస్సు పథకంతో కోలుకోలేకపోతున్న వైనం
- ఆటో కిస్తీలు చెల్లించలేక సతమతం
- ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూపు



ఆటోలను నిలిపి ప్రయాణికుల కోసం ఎదరుచూస్తున్న ఆటో కార్మికులు

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్‌లకు ఉపాధిపై తీవ్ర భారం చూపిన విషయం విధితవే. ఇప్పటికీ కోలుకోలేకపో తున్నారు. గతంలో రోజువారీ వేయి రూపాయల వరకు ఆర్జించినా.. ప్రస్తుతం 200 కూడా రావడం కష్టంగా మారిందని, గిరాకీ లేక పూడ గడవడం లేదని వాపోతు న్నారు. ఆటో కిస్తీలు సైతం చెల్లించలేకపోతు న్నామని సతమతమవుతున్నారు. కాగా ఆటో డ్రైవర్‌లను ఆదుకునేందుకు ఏడాదికి రూ.12 వేలు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం భరోసా ఇచ్చింది. కానీ ఇందుకు సంబంధించిన విధి విధానాలు ఖరారు చేయకపోగా.. ఎలాంటి ప్రక్రియను ప్రారంభించలేదు. అటు ఉపాధికి దూరమై... ఇటు సాయం అందక ఆటో డ్రైవర్‌లు సతమతమవుతున్నారు.

తాడ్వాయి మండలం వ్యాప్తంగా సుమారు 170 వరకు ఆటోలు ఉన్నాయి. కామారెడ్డి టూ తాడ్వాయి రూట్‌తో పాటు మండల కేంద్రం నుంచి వివిధ గ్రామాలకు ప్రయాణికులను చేరవేస్తూ ఉపాధి పొందేవారు. కామారెడ్డి నుంచి తాడ్వాయికి సుమారు 15 ఆటోలు సీరియల్ ప్రకారం నడిచేవి. బస్సులు లేని సమయంలో ఆటోల్లో ఎక్కేందుకు ప్రయాణికులు ఆసక్తి చూపించేవారు. దీంతో పాటు తాడ్వాయి టూ కరడ్‌పల్లి, కాలోజివాడి, సంగోజివాడి, సంతాయిపేట్, బ్రాహ్మజివాడి-కామారెడ్డి తదితర రూట్‌లలో బస్సులు రాని సమయంలో ఆటోలు ఎక్కువ సంఖ్యలో తిరిగేవి.

మహాలక్ష్మితో కోలుకోలేని దెబ్బ

కాగా మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేసినప్పటి నుంచి ఆటోకార్మికులకు ఉపాధికి గండిపడింది. పథకం అమలు చేసినప్పటి నుంచి బస్సుల్లో ప్రయాణం చేసేందుకు మహిళలు ఆసక్తి చూపిస్తుండటంతో ఆటోలకు గిరాకీ తగ్గిపోయింది. సాధారణంగా మహిళలే అధికంగా ప్రయాణాలు సాగిస్తుంటారు. మగవారు ద్విచక్రవాహనాలను విరివగా ఉపయోగిస్తుంటారు. అయితే మహిళలు బస్సుల్లోనే ప్రయాణిస్తుం డటంతో ఆటో కార్మికులకు గిరాకీలు లేక పూడగడవని పరిస్థితి నెలకొంది.

జీవనం భారం..

కామారెడ్డి నుంచి తాడ్వాయి.. తాడ్వాయి నుంచి గ్రామీణ ప్రాంతాలకు ఆటోలు నడుపుతున్న సమయంలో రోజువారీగా రూ.1200 వరకు ఆదాయం వచ్చేందని ఆటో కార్మికులు పేర్కొంటున్నారు. ఆ సమయంలో ఉన్నంతలతో తాము కుటుంబాన్ని నెట్టుకొచ్చేవారమని, కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని వాపోతున్నారు. ప్రయాణికులు లేక పూట గడవక ఫైనాన్స్ చెల్లించలేక తీవ్ర ఇక్కట్లు పడుతున్నట్టు వాపోతున్నారు. ప్రస్తుతం వచ్చే గిరాకీలు డీజిల్ చార్జీలకు, వాహన మరమ్మతులకు సైతం సరిపోవడం లేదని, దీంతో పాటు ఫైనాన్స్ తీసుకొచ్చి ఆటోలు కొనుగోలు చేయగా.. నెల నెల కిస్తీలు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. బంగారం బ్యాంకుల్లో పెట్టి అప్పులు తీసుకొచ్చి కుటుంబాలను నెట్టుకొచ్చే పరిస్థితి నెలకొంది.

ప్రభుత్వం మీదే ఆశలు

మహాలక్ష్మి పథకం ప్రారంభంలో తమకు ఉపాధి చూపాలని ఆటో డ్రైవర్‌లు ఆందోళన వ్యక్తం చేయగా.. ఆటో కార్మికులకు చేయూత కింద రూ.12000 ఏడాదికి అందజేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ ఇప్పటి వరకు ఇందుకు సంబంధించిన విధి విధానాలు ఖరారు చేయలేదని వాపోతున్నారు. ఆటో డ్రైవర్‌ల కుటుంబాలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నాయని.. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని ఆటో కార్మికులు కోరుతున్నారు. తమకు జీవనాధారం చూపాలని కోరుతున్నారు.

ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలి

లింగం ఆటో డ్రైవర్, తాడ్వాయి



మహాలక్ష్మి పథకం లేనప్పుడు రోజుకు 1000 నుండి 1200 రూపాయల వరకు వచ్చేది. ప్రస్తుతం 400 రూపాయల వరకు వస్తున్నాయి. పూట గడవక.. ఫైనాన్స్ కిస్తులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నాం. ఫైనాన్స్ వారు ఫోన్‌లు చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వం సంవత్సరానికి 12000 రూపాయలు ఇస్తామని ప్రకటించి ఇవ్వడం లేదు. మాకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి.

మా జీవన స్థితిగతులు పరిశీలించాలి

డ్రైవర్ మెట్టు సురేష్, సురేశ్



ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబాల స్థితిగతులను పరిశీలించి ఉపాధి కల్పిస్తే జీవనం సాగిస్తాం. ప్రస్తుతం అప్పులు చేసి ఆటోలు కొనుగోలు చేశాం. గిరాకీ లేక అప్పులకు కిస్తీలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులతో ఉన్నాం. ప్రభుత్వం మాకు ఉపాధి కల్పించే ఆదుకోవాలి.

మిస్సింగ్ మిస్టరీ

- 7 నెలల క్రితం అదృశ్యం.. తాజాగా మృతదేహం గుర్తింపు


జేసీబీతో తవ్వకాలు చేపడుతున్న పోలీసులు



నవతెలంగాణ-మోపాల్

ఏడు నెలల క్రితం మహిళ మిస్సింగ్ కాగా.. తాజాగా ఆమె మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఈ ఘటన మోపాల్ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మోపాల్ మండల కేంద్రానికి చెందిన జంగం విజయ(40) కనిపించడం లేదని కుటుంబ సభ్యులు రెండు రోజుల క్రితం మోపాల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి ఎస్ఐ యాదగిరి గౌడ్ విచారణ చేపట్టారు. అయితే విజయ మృతదేహం మోపాల్ నుండి మంచిప్ప వెళ్లే దారిలో పాతిపెట్టినట్టు గుర్తించి జేసీబీ సాయంతో వెలికి తీశారు. రెండు సంవత్సరాల నుండి భార్యాభర్తలు తగాదాల వల్ల విజయ తన చెల్లి భాగ్య తో కలిసి ఉంటుంది. మృతురాలు విజయకు ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు.

గత ఏడు నెలల నుంచి కనిపియ్యకపోయినా కూడా తన చెల్లె మిగతా కుటుంబ సభ్యులకు కేవలం రెండు రోజుల కిందనే తెలియపరిచింది. ఈ కేసు ఒక మిస్టరీ లాగా ఉంది. ఏసీపీ రాజవెంకట్ రెడ్డి, సిఐ సురేష్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టనున్నారు. పూర్తి వివరాలు విచారణ పూర్తయిన తర్వాత వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

సీనియర్ సిటిజన్‌లకు ఆటల పోటీలు

నవతెలంగాణ-కామారెడ్డి


క్యారంబోర్డు పోటీల్లో పాల్గొన్న పలువురు

గణ తంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కామారెడ్డి జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆవరణలో 18 నుండి 26వ తేదీ వరకు సీనియర్ సిటిజన్స్‌కు ఆటల పాటల పోటీలు నిర్వహి స్తున్నట్టు సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షులు పున్న రాజేశ్వర్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ ఆటల పోటీలు కొనసాగుతాయని, శనివారం ఉదయం ఆటల పోటీలను ప్రారంభించారు. గెలుపొందిన వారికి గణతంత్ర దినోత్సవాన బహుమతులు ప్రదానం చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రాజన్న, కోశాధికారి జైహింద్, ఆటల బాధ్యులు డాక్టర్ పివి నరసింహం, ఎం మోహన్ రెడ్డి, పి విశ్వనాథం, పురుషోత్తం, పి అశోక్ రావు, అశోక్ కుమార్, సిద్ధ రాములు, యోగా అంజయ్య, వి చంద్రకాంతం తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ సకాలంలో ఇవ్వని
రైస్‌మిల్లులపై చర్యలు తీసుకోవాలి

- డీఎస్ఓకు విన్నవించిన వినియోగదారుల ప్రతినిధులు

నవతెలంగాణ-కంఠేశ్వర్/నిజామాబాద్‌సిటీ


వినతిపత్రం అందజేస్తున్న వినియోగదారుల ప్రతినిధులు

నిజామాబాద్ జిల్లాలోని 41 రైస్ మిల్లర్లు రూ. 417 కోట్లు విలువ కలిగిన ప్రభుత్వానికి ఇవ్వాల్సిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) బియ్యం పక్కదారి పట్టించారని వాటిపై చర్యలు తీసుకోవాలని వినియోగ దారుల ప్రతినిధులు కోరారు. నిజామాబాద్ జిల్లా పౌరసరఫరాల అధికారి టి. అరవింద్‌రెడ్డికి శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ కస్టమ్ మిల్లింగ్ రైసను(సీఎంఆర్) మిల్లర్లు సకాలంలో ప్రభుత్వానికి ఇవ్వకుండా మోసం చేసినందులకు పౌరసరఫరాల అధికారులు రెవెన్యూ రికవరీ యాక్ట్ తో పాటు, ఆయా ప్రాంతాల్లోని పోలీస్ స్టేషన్లలో నమోదు చేసిన కేసుల్లో సెక్షన్ 403, 406, 409 లు తప్పనిసరి గా నమోదు చేయాలని కోరారు. మిల్లర్లు కోర్టు ద్వారా తెచ్చుకున్న స్టే ను వెకేట్ చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం చేయరాదని వినియోగదారుల మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి అధికారులకు విన్నవించారు.

నిజామాబాద్‌లోని అక్రమ మిల్లర్లపై ఇప్పటికే సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ లో ఫిర్యాదు చేశామని వెల్లడించారు. కస్టమ్ మిల్లింగ్ రైస్ రికవరిలో అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల కొందరు బడా మిల్లర్లు రాష్ట్రం, దేశం విడిచి పోతున్న క్రమంలో, ప్రభుత్వ రికవరీలో సంభందిత అధికారులే బాధ్యులవుతారని అన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో కస్టమ్ మిల్లింగ్ రైస్ అతి ముఖ్యమైన భాగమైనం దున, అధికారులు వినియోగదారుల సంక్షేమం దృష్ట్యా సత్వర చర్యలు అవసరమని వినియోగదారుల ప్రతినిధులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిసిఐ రాష్ట్ర అధ్యక్షుడు మొగిలిచర్ల సుదర్శన్, ఇందూర్ వినియోగదారుల సంక్షేమ సమితి పెందోట అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వి.యన్.వర్మ, సంయుక్త కార్యదర్శి మహాదేవుని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేల కోసం
21న ఆశా వర్కర్ల పాదయాత్ర

- జయప్రదం చేయండి : సీఐటీయూ

నవతెలంగాణ-డిచ్‌పల్లి


వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, ఆశాలు

ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు అమలు చేయాలని కోరుతూ జనవరి 21న తలపెట్టిన ఆశా వర్కర్ల పాదయాత్రకు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ పిలుపునిచ్చారు. ఫిబ్రవరిలో జరిగే రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18వేల ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్ చేస్తూ శనివారం ఇందల్ వాయి ప్రభుత్వ ఆసుపత్రి ఇంచార్జీ వైద్యుడికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మండల ఆశా కార్యకర్తల అధ్యక్షులు బోడికే స్వప్నతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని, ఆశాలకు వేతనాలు పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిందని, ఆశాల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, కానీ ఆశాల సమస్యలు మాత్రం నేటికీ పరిష్కారం చేయలేదని మండిపడ్డారు. ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/- లు నిర్ణయించాలని, ఇతర సమస్యలు పరిష్కరంచాలని కోరుతూ ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులకు, జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఆశాలు అనేకసార్లు వినతిపత్రాల ద్వారా విజ్ఞప్తులు చేసినట్లు వివరించారు. ఇప్పటికీ నిరంతరం నిరసనలు, పోరాటాలు నిర్వహిస్తునే ఉన్నారని తెలిపారు. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం చలనం లేనట్లు వ్యవహరిస్తుందన్నారు. ఈ పరిస్థితిలో ఆశాల సమస్యల పరిష్కారం కోసం జనవరి 21న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి కొత్త కలెక్టర్ కార్యాలయం వరకు మహాపాదయాత్ర ఉంటుందని ఈ పాదయాత్రను ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈ నెల 25వ తేదీ నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగవ మహసభలు జరుగుతున్నాయని.. విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో మహాసభ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25 నుండి 28వ తేదీ వరకు పార్టీ రాష్ట్ర నాల్గవ మహాసభలు జరుగుతున్నాయని తొలిరోజు 25న మహా ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. సభలో పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, బివి రాఘవులు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అదేవిధంగా ప్రతినిధుల సభలో పార్టీ సమన్వయకర్త ప్రకాష్ కరత్, విజయ రాఘవన్ పాల్గొంటారని తెలిపారు. 25వ తేదీన జరిగే బహిరంగ సభకు సభ్యులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలో గత మూడు సంవత్సరాల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై అనేక ప్రజా సమస్యల పైన పోరాటాలు నిర్వహించటం జరిగిందని వాటిని సమీక్షించుకోవడంతోపాటు భవిష్యత్తు మూడు సంవత్సరాల ఉద్యమ కార్యాచరణ రూపొందించుకోనున్నట్టు తెలి పారు. బలమైన ప్రజాపక్షంగా నిలవడానికి తీసుకోవలసిన ఎత్తుగడలు నిర్ణ యించుకోనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, జిల్లా కమిటీ సభ్యులు విగ్నేష్, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు వి ఆనంద్, నగర కమిటీ సభ్యులు అనిత పాల్గొన్నారు.

సాగుకు యోగ్యం కాని భూములు గుర్తించాలి

- వాటిని పరిశీలించి వివరాలు సమర్పించాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి



సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించి వివరాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామం లోని భూములను కలెక్టర్ పరిశీలించారు. క్యాసంపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 330, 331, 332, 333 లలో గల 58 ఎకరాల భూములను పరిశీలించారు. ఇందులో 30 ఎకరాల భూమిని లే ఔట్ చేసి ఉందని, మిగతా 28 ఎకరాలు పంట సాగులో ఉందని అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, తహసీల్దార్ జనార్ధన్, వ్యవసాయ అధికారి పవన్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
ఆదివారం | జనవరి 19, 2025 | www.navatelangana.com

ప్రజాసమస్యలు వెలికితీయడంలో నవతెలంగాణ ముందుంటుంది


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో

నవతెలంగాణ-సిరికొండ

ప్రజా సమస్యల వెలికితీయడంతో నవతెలంగాణ దినపత్రిక ముందుంటుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మనోహర్‌రెడ్డి అన్నారు. నవతెలంగాణ క్యాలెండర్‌ను శనివారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య మీడియా వారధిగా ఉంటుందని, దీంట్లో భాగంగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో నవతెలంగాణ కృషిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌ఛార్జి గోపి, ఆర్మూర్ రిపోర్టర్ సొక్కాల తిరుపతి పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ అధ్యక్షులు పోల్కం వేణు ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి దుప్పట్ల పంపిణీ చేశారు. బస్టాండ్లో రోడ్డు పక్కన పడుకున్న నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ అధ్యక్షులు పోల్కం వేణు, ------జెడ్‌సి-- చేపూర్ గణేష్, సెక్రెటరీ దాచేపల్లి సంతోష్ కుమార్, సభ్యులు ఆకుల రాజు, జెంటిల్ కిడ్స్ ప్రకాష్, దాసరి గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

భీంగల్ సీఐగా పొన్నం సత్యనారాయణ



నవతెలంగాణ-భీంగల్‌రూరల్

నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని భీంగల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఈనెల 14 వరకు బాధ్యతలు నిర్వహించిన సీఐ నవీన్‌ను ఇటీవలే ఓ వివాదంలో నిజామాబాద్ హెడ్ క్వార్టర్‌కు అటాచ్ చేశారు. ప్రస్తుతం భీంగల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పొన్నం సత్యనారాయణ గౌడ్‌ను నియమించారు. మల్టీ జోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న ఆయనను భీంగల్ సర్కిల్ ఇన్‌స్పెర్‌గా నియమకం చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల కాంగ్రెస్ నాయకుడు ప్రసాద్ శనివారం అందజేశారు. మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రూరల్ ఎమ్మెల్యే ఆదేశానుసారం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులక సహకరించిన రూరల్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎం.సుధాకర్ ఏకగ్రీవ ఎన్నిక



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర నిర్మాణ జనరల్ బాడీ సమావేశం హైదరాబాద్‌లోని విద్యానగర్, మార్క్స్ భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎం. సుధాకర్ ఎన్నికయ్యారు. రాష్ట్ర ఆఫీస్ బేరర్లుగా ఉమ్మడి జిల్లా నుండి బి.ఈశ్వరి, శశికళ, హేమలత, రాష్ట్ర కమిటీ సభ్యులుగా సుమలత, సునీత ఎన్నికయ్యారన్నారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ...కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. వీక్లీ ఆఫ్ అమలు చేసి, పని భారం తగ్గించాలన్నారు. మరణించిన వారికి ఎక్స్ గ్రేషియా, పదవీ విరమణ చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు రెగ్యులరైజ్ చెయ్యాలన్నారు. కేజీబీవీ సర్వీసుకు ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఏర్గట్ల, బట్టాపూర్‌లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

ఏర్గట్ల, బట్టాపూర్ గ్రామాలకు చెందిన వ్యక్తులు వివిధ అనారోగ్య కారణాలతో చికిత్స చేయించుకోగా, వారికి చెక్కులు మంజూరు కావడంతో వాటిని శనివారం కాంగ్రెస్ నాయకులు బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... ఏర్గట్లలో ఆరుగురు లబ్దిదారులక 2 లక్షల 10 వేల రూపాయలు చెక్కులు వచ్చాయని, బట్టాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురికి లక్ష 20 వేల రూపాయలు చెక్కులు రావడంతో వాటిని బాధితులకు అందజేశామని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, డీసీసీ డెలిగెట్ గడ్డం జీవన్ రెడ్డి, నాయకులు రేంఢ్ల రాజారెడ్డి, రొక్కెడ సాయన్న, కల్లెడ పురుషోత్తం, మెరుగు వెంకన్న, మునిమాణిక్యం అజయ్, బాలె శ్రీనివాస్, గోల్కొండ మల్లేష్, గోలి కైలాస్, నరేంధర్ యాదవ్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత


చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-బాల్కొండ

కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన 10 చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాల్కొండ నియోజకవర్గ బాధ్యులు ముత్యాల సునీల్ కుమార్ కృషితో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద, సామాన్య, ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని వారు తెలిపారు. కార్యక్రమంలో బాల్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ గౌడ్, బాల్కొండ మండల మైనారిటీ ప్రెసిడెంట్ షేక్ జావీద్, నాయకులు మొహమ్మద్ యూనుస్,కుందారపు శ్రీనివాస్, చాట్ల నరేష్, షేక్.వాహబ్, విక్కీ, దివాన్ వెంకటేష్, అన్వార్, గడ్డం రవి, పద్మారావు, పిట్ల దయాకర్, సయ్యద్ మజారొద్దీన్, గోపు ఉషన్న, వడ్ల రాజేశ్వర్, శ్రీవర్ధన్, సయ్యద్ రియాజ్, మార పురుషోత్తం, తోట గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

దేశ రాజకీయాలపై ఎన్టీఆర్‌ది చెరగని ముద్ర

- టీడీపీ నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ దేగాం యాదగౌడ్
- తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన వ్యక్తి ఎన్టీఆర్
- మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు
- వర్ధంతి సందర్భంగా ఘన నివాళి


నిజామాబాద్ సిటీ: ఎన్‌టీఆర్‌కు విగ్రహానికి నివాళ్లుఅర్పిస్తున్న నాయకులు


డిచ్‌పల్లిలో..

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/డిచ్‌పల్లి

తెలుగుదేశం పార్టీ పెట్టి దేశ రాజకీయాలపైన నందమూరి తారక రామారావు (ఎన్‌టిఆర్) చెరగని ముద్ర వేశారని నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ దేగాం యదాగౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ కన్వీనర్ దేగాం యదాగౌడ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అర్బన్ హడ్‌హక్ కమిటీ సభ్యులు అంబిక సత్యనారాయణ ఆధ్వర్యంలో దుబ్బ ప్రాంతంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారం కొచ్చిన మొట్టమొదటి పార్టీ అని దేగం యాదాగౌడ్ అన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసిన మహనీయుడు, తెలుగువారి కీర్తిని ప్రపంచ నలుమూలలకు తీసుకెళ్లిన ఘనుడు నందమూరి తారకరామారావు అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి బాటన పడ్డాయని అన్నారు. కార్యక్రమంలో వినోద్ కుమార్, కల్లెడ గంగాధర్, దంతాల ఆనంద్, పాశుల రాజు, గోవర్ధన్ గౌడ్, శంకర్ ముదిరాజ్, లవంగ రాజు, గడ్డం ప్రభాకర్, మల్ల రెడ్డి, ఇప్పాలపల్లి విష్ణు, వేముల నాగేశ్వర్ రావు, గంగినే రాజేశ్వర్, శేఖర్, వెంకటేష్, బాలాజీ గౌడ్, యూసఫ్, బిందు, చిన్నమ్మ, రవి, శంకర్, కల్లేడ శ్రీను, రాషీద, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్పవ్యక్తి నందమూరి తారకరామారావు (ఎన్ టీఆర్) అని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఎన్‌టీఆర్ 23వ వర్ధంతిని పురస్కరించుకుని డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ విగ్రహాన్ని పున్ణప్రారంభించారు. ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండవ మాట్లాడుతూ.. తెలుగు దేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల కాలంలోనే అధికారంలోకి తెచ్చిన వ్యక్తి ఎన్ టీఆర్ అన్నారు. సినీ హీరోగా, రాజకీయ నాయకుడిగా బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ ఛైర్మన్ తారాచంద్ నాయక్, ప్రొఫెసర్ గోపాలం విద్యాసాగర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజార్ కిషన్ రావు,ఈదర పిచ్చయ్య, రావుల బ్రహ్మానందం, నాయుడు అంజనేయులు, నాని, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, నాగార్జున, సొసైటీ ఛైర్మన్ రామకృష్ణ, పద్మారావు, మురారి, గడగొట్టు రమేష్, సాయిబాబా, మండవ రాజా, నవేష్, శ్యాంరావు, మండవ నళిని, ఈదర కస్తూరి, ఉమ, కార్యదర్శి బాలకృష్ణ,ఎన్ టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదల వైద్యానికి భరోసా

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకెట రవి


చెక్కులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ముఖ్యమంత్రి సహాయనిధితో పేద, మధ్యతరగతి ప్రజల వైద్యానికి ఎంతో భరోసా లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఐదుగురు లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన చింత పద్మకు రూ.26వేలు, ఆదే రాజేష్ కు రూ.20వేలు, సున్నపు గంగుకు రూ.17వేలు, లాండేరి వైష్ణవికి రూ.20వేలు, సోమ నాగేష్ కు రూ.9వేలు, గంగమణికి రూ.20వేల ఆర్థిక సహాయం చెక్కులను ప్రభుత్వం మంజూరు చేసింది.అట్టి ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి నాయకులు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ కృషితో ప్రభుత్వ ఈ ఆర్థిక సహాయం చెక్కులను మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకట బుచ్చన్న, నాయకులు నిమ్మ రాజేంద్రప్రసాద్, నూకల బుచ్చి మల్లయ్య, వేముల గంగారెడ్డి, దూలూరి కిషన్ గౌడ్, ఉట్నూరి ప్రదీప్, సుంకేట శ్రీనివాస్, సింగిరెడ్డి శేఖర్, పాలెపు చిన్న గంగారం, నల్ల సాయికుమార్, వేములవాడ జగదీష్, అజారుద్దీన్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆక్లూర్‌లో..

వేల్పూర్ మండలంలోని ఆక్లూర్ గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం చెక్కులు మంజూరయ్యాయి. అట్టి చెక్కులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిడుగు మల్లారెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సహకారంతో ప్రభుత్వం ఆర్థిక సాయం చెక్కులను మంజూరు చేసిందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పద్మారావు, సాంబయ్య, శేఖర్, గంగాధర్, అశోక్, చిన్న వెంకటి, నరసయ్య, చిన్న సాయన్న, శివకృష్ణ, అరుణ్, నరేష్, అబూజార్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మండల గౌడ యువసేన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండల గౌడ యువసేన నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా గౌడ యువసేన ఆధ్వర్యంలో వేల్పూర్ మండల యువసేన కమిటీని ఏర్పాటు ఏర్పాటు చేశారు. గౌడ యువసేన అధ్యక్షులుగా కే. కిరణ్ గౌడ్ (అమీనా పూర్) ఉపాధ్యక్షులుగా వి. ప్రవీణ్ గౌడ్ (పడగల్), ప్రధాన కార్యదర్శిగా బి. రాజేశ్వర్ గౌడ్ (వెంకటాపూర్) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యువసేన కమిటీ సభ్యులను గౌడ సంఘం సభ్యులు అభినందించి, శాలువాలతో సత్కరించారు. గౌడ కులస్తుల అభివృద్ధికి తమ వంతుగా పాటుపడతామని నూతనంగా ఎన్నికైన యువసేన సభ్యులు తెలిపారు.

బోరు వేయించి నీటి సమస్యకు పరిష్కారం

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని జాగీర్యాల గ్రామంలోని ఎస్సీ కాలనీలో పెద్ద మొత్తంలో నీటి సమస్య ఉందని ఆ గ్రామవాసులు కాంగ్రెస్ పార్టీ బాల్కొండ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌కు తెలిపారు. ఆయన శనివారం బోరు బండిని పంపించి ఆ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న నీటి సమస్యలు తీర్చేందుకు ఎస్‌డిఎఫ్ నిధుల ద్వారా బోరు వేయించారు. నీళ్లు పడడంతో హర్షం వ్యక్తంచేస్తూ కాలనీవాసులు, గ్రామస్తులు ముత్యాల సునీల్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-భీంగల్ రూరల్

భీంగల్ పట్టణ కేంద్రానికి చెందిన శ్రీ భారతీ విద్యాలయం ఉన్నత పాఠశాల 2003-04 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని లింబాద్రి గుట్టకు వెళ్లే మార్గంలో గల దశాగౌడ్ ఫామ్ హౌస్‌లో ఈనెల 19 ఆదివారం నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సన్నాహక కమిటీ ప్రతినిధులు నిచ్చెం శ్రీకాంత్, జంబుక శ్రీనివాస్, చెక్కల లింబాద్రి, బొదిరె నరేష్, గుండెం మనోజ్, కుందారం ఈశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2003-04 ఎస్ఎస్‌సి పూర్వ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

దేశ అభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- ఖేలో భారత్ ఉత్సవాలను ప్రారంభింభించిన ఎమ్మెల్యే


నవతెలంగాణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ మహనీయుల జయంతుల సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో జీజీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఖేలో భారత్ ఉత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శారీరక, మానసిక దృఢత్వం పెంపొందించే విధంగా మహనీయుల జయంతి సందర్భంగా ఖేలో భారత్ పేరుతో విద్యార్థి పరిషత్ క్రీడాఉత్సవాలు నిర్వహించడం అభినదనీయం అన్నారు. విద్యార్థులు, యువతరం నేడు మారకద్రవ్యలకు అలవాటు పడడంతో ఉజ్వలమైన భవిష్యత్ అంధకారంలోకి వెళ్తుందని అన్నారు. మత్తు వదిలి మైదానంలోకి వచ్చి శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత పదేళ్ల నుండి క్రీడాకారులను ప్రోత్సాహిస్తుందని, ఖేలో ఇండియా పేరుతో ఎంతో మంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా క్రీడాకారులకు మౌలిక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. మహనీయులు కలలు కన్న భారతదేశ అభివృద్ధిలో నేటి యువతరం కీలక పాత్ర పోషించాలని దేశం మనకు ఏమి ఇచ్చింది అనకుండా దేశానికి మనము ఏమి ఇచ్చాము అనే విధంగా జాతీయ పునర్నిర్మానంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏబీవీపీ ఇందూర్ ప్రముఖ్ రెంజర్ల నరేష్, విభాగ్ ఆర్గనైజషన్ సెక్రటరీ రాజ్ సాగర్, విభాగ్ కన్వినర్ శశి, సునీల్ పాల్గొన్నారు.

మహిపాల్ రెడ్డికి నివాళులర్పించిన కుటుంబ సభ్యులు


కమ్మర్‌పల్లిలో..

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/ బాల్కొండ

మండలంలోని చౌట్‌పల్లిలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ అటవీ శాఖ మంత్రి ఏలేటి మహిపాల్ రెడ్డి 34వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న మహిపాల్ రెడ్డి ఘాట్ వద్ద ఆయన సతీమణి, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఏలేటి అన్నపూర్ణమ్మ, తనయులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బాల్కొండ బిజెపి నాయకులు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి, ఏలేటి నాగార్జున్ రెడ్డి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి సమాధిపై పూలమాలలు వేసి, జ్యోతిని వెలిగించారు. అనంతరం ఈ ప్రాంతంలో మహిపాల్ రెడ్డి చేసిన సేవలను నాయకులు కొనియాడారు. అంతకుముందు ఆర్మూర్‌లోని మామిడిపల్లి చౌరస్తా వద్ద ఉన్న మహిపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.వి. నరసింహారెడ్డి, బాల్కొండ అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్, నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, బిజెపి నాయకులు రేంజర్ల గంగాధర్, చింత ప్రవీణ్, కొమ్ముల సంతోష్, నియోజక వర్గ కార్యకర్తలు పాల్గొని మహిపాల్ రెడ్డికి నివాళులు అర్పించారు.

బాల్కొండ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ఏలేటి మహిపాల్ రెడ్డి వర్ధంతి వేడుకలను బిజెపి పార్టీ కిసాన్ నగర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని మహతి ఆశ్రమంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గెంట్యాల సాగర్, ప్రవీణ్, భూమేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

21న ఉచిత కాలేయ స్క్రీనింగ్ టెస్ట్


మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్, మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ సంయుక్తంగా ఈనెల 21న ఉచిత కాలేయ స్క్రీనింగ్ టెస్ట్, హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నట్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు కె రామ్ మోహన్ రావు తెలిపారు. శనివారం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉదయం 10 గంటలనుండి నిజామాబాద్ నగరంలోని నామ్‌దేవ్‌వాడలోని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవన్‌లో హెల్త్ క్యాంప్ ఉంటుందని తెలిపారు. అత్యాధునిక ఫైబ్రో స్కాన్ ద్వారా లివర్‌కు సంబంధించిన ఆరోగ్యాన్ని కచ్చితంగా అంచనా వేయడానికి ఈ పరీక్ష ఉపయోగపడుతుందన్నారు. దాదాపుగా 6000 రూపాయలు విలువగల ఈ టెస్టును రిటైర్డ్ ఉద్యోగులు, పెన్షనర్ల , వారి కుటుంబ సభ్యుల కోసం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని,టెస్టు అయిన తర్వాత సంబంధిత డాక్టర్లు రిపోర్టుల ఆధారంగా మందులు రాయటం, సూచనలు, సలహాలు ఇవ్వటం జరుగుతుందన్నార. ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్ జయని నెప్రూలా, డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, గ్యాస్ట్రోఎంటరాలజిస్టులు డాక్టర్ రాహుల్ సామల, డాక్టర్ కౌశిక్ పొద్దుటూరి తదితరులు పాల్గొంటారనీ ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్ మదన్మోహన్ జిల్లా నాయకులు ఈవీఎల్ నారాయణ, ప్రసాద్ రావు, నరేందర్, చంద్రశేఖర్, రాధా కిషన్ పూర్ణచంద్ర రావు, సిర్ప లింగం, తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లు పంపిణీ

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాదు నగరంలోని వాగ్దేవీ డిగ్రీ కళాశాలలో రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ ఆధ్వర్యంలో శనివారం 10మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ..ప్రతి మనిషిలో దాతృత్వ గుణం ఉండాలని అన్నారు. సమాజం మనకేం ఇస్తుందో అని కాకుండా సమాజానికి మనమేమిస్తున్నామనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. మహిళలకు కుట్టుమిషన్లు అందజేసిన రోటరీ క్లబ్ ఆఫ్ జెమ్స్ సభ్యులను ఆర్డీఓ అభినందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పద్మ శ్రీనివాస్, గౌరీ శంకర్, పూర్వాధ్యక్షులు సూర్యప్రకాష్, ప్రోగ్రామ్ చైర్మెన్ రాంప్రసాద్, సభ్యులు చంద్రశేఖర్, రంజిత్ సింగ్, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజావాణి తాత్కాలికంగా వాయిదా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజా సమస్యల సత్వర పరిష్కారంకోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్టు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర అధికారిక కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉన్నందున, ఈ నెల 20 సోమవారం రోజున జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేసినట్టు పేర్కొన్నారు. తిరిగి జనవరి 27న యధావిధిగా ప్రజావాణి కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

అధ్యాపకుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఇంటర్ విద్య అధికారి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం(711) ఆధ్వర్యంలో 2025 క్యాలెండర్‌ను జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపూడి రవికుమార్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బండారి భాస్కర్, పలు కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ప్రజల ఆరోగ్యం కోసం వరం లాంటిదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను నాయకులు లబ్దిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమాన్లు స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు రామ్‌పటేల్, మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్, సంతోష్ మేస్త్రి, దిగంబర్, రచ్చకుశాల్, బండి గోపి, పాకల విటల్, తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని పోచారం గ్రామంలో శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ చేయబోయే అభివృద్ధి గురించి వివరించారు. కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.



ఇంటింటికి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సర్వేను పకడ్బంధీగా నిర్వహించాలి

- అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-విలేకరుల బృందం

భిక్కనూర్ : రైతు భరోసా సర్వే పకడ్బందీగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు సూచించారు. శనివారం మండలంలోని గుర్జకుంట గ్రామంలో రైతు భరోసా సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. వ్యవసాయానికి యోగ్యం కానీ భూములను గుర్తించాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా చర్యలు తీసుకోని సర్వే నిర్వహించాలని సూచించారు. అలాగే గ్రామంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామంలో 100శాతం వ్యవసాయ భూములు మాత్రమే ఉన్నాయని అధికారులకు తెలియజేశారు. ఈ పరిశీలనలో అడిషనల్ కలెక్టర్ వెంట ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్‌కిరణ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రజిత, వ్యవసాయ అధికారి శోభ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాలయ్య, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, ఏఈఓ వినోద్, రెవెన్యూ, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులున్నారు.



భిక్కనూర్: మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

చిన్నఎడ్గిలో రేషన్ కార్డుల సర్వే పరిశీలన..

జుక్కల్ : మండలంలోని గ్రామాలలో రేషన్ కార్డుల సర్వే మమ్మురంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా శనివారం ఎంపీడీవో శ్రీనివాస్ మండలంలోని చిన్నఎడ్గి గ్రామంలో రేషన్ కార్డుల సర్వేను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో అధికారులు..

గాంధారి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వేను గాంధారి మండల అధికారులు నిర్వహిస్తున్నారు. సంక్షేమ పథకాలు అమల్లో భాగంగా అర్హులను గుర్తించేందుకు గాంధారి గ్రామంలో రైతు భరోసా సర్వే చేపట్టారు. ఈ సర్వేను మండల ప్రత్యేక అధికారి ప్రసన్న లక్ష్మి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్‌రెడ్డి, ఎంపిడిఓ రాజేశ్వర్, డిప్యూటీ తహసీల్దార్ రవి, ఏవో రాజలింగం, ఏఈఓ ప్రకాష్, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ కంటే అధిక ధరకు ఎరువులు అమ్మొద్దు



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్

నవతెలంగాణ-నిజాంసాగర్

ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు ఎరువులను అమ్మకూడదని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని అచ్చంపేట్, మల్లూరు సహకార సంఘాలతో పాటు మండలంలోని ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధిక ధరలకు ఎవరు కూడా ఎరువులను విక్రయించొద్దని ఆయన దుకాణదారులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర ప్రసాద్, అచ్చంపేట సొసైటీ సీఈఓ సంగమేశ్వర్ గౌడ్, మల్లూర్ సొసైటీ సీఈఓ కోటగిరి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షునికి ఘన సన్మానం

నవతెలంగాణ-మద్నూర్

యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షునిగా ఎన్నికైన హనుమంతు యాదవ్‌కు మండలంలోని పెద్ద తడుగూర్ గ్రామంలో ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కొండవార్ రాజు, కొండవార్ గంగాధర్, ఈరన్న నాగనాథ్ ఆ గ్రామ యువ నాయకులు కలిసి శనివారం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సత్కార కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని చిట్యాల, కృష్ణాజివాడి గ్రామాల్లో బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసినట్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి శనివారం తెలిపారు. గ్రామానికి చెందిన మూడు కుటుంబాల బాధితులకు రూ.1,70,000 చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు పంపిణీ చేశామన్నారు. కృష్ణజీవాడి గ్రామానికి చెందిన బిపేట సుగుణ, యశోద, నీరడి స్వామికి లక్ష యాభై వేల రూపాయల చెక్కులను అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఏనుగు నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న రాజిరెడ్డి, రాజేశ్వరరావు, నీరడి స్వామి, బద్దం గంగారెడ్డి, బద్ధం శ్రీనివాస్‌రెడ్డి, రాములు, కంది విట్టల్, లక్ష్మణరావు, ప్రకాష్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులున్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని జవహర్‌లాల్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్ష శనివారం నిర్వహించగా.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 28 సెంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు. ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని పాఠశాల ప్రిన్సిపాల్ మను యోహాను ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్షకు మొత్తం 6040 విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా శనివారం నిర్వహించిన పరీక్షకు 3964 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 2076 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు ఆయన తెలిపారు.

పోలీసులకు ప్రజాప్రతినిధులు సహకరించాలి

నవతెలంగాణ-భిక్కనూర్

పోలీసులకు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. శనివారం పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్ ఎస్సైను శాలువాతో సన్మానించారు. శాంతి భద్రతల కోసం పోలీసులకు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీ నాయకులు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం


నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాల కోసం 2025-26 సంవత్సరానికి గానూ దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ రహీముద్దీన్ శనివారం తెలిపారు. ఐదవ తరగతి నుంచి 9వ తరగతిలో ప్రవేశం కోసం ఫిబ్రవరి 1వ తేదీలోగా కులం, ఆదాయం, ఆధార్‌కార్డు, పుట్టిన తేదీ, రెండు ఫోటోలతో ఫిబ్రవరి ఒకటవ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఫిబ్రవరి 23న ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మానసిక రోగులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-భిక్కనూర్(రాజంపేట్)

రాజంపేట్ పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం సైక్రియాటిస్ట్ వైద్యులు రమణ మానసిక సమస్యతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యుల సూచనలు సలహాలు పాటించి మందులు వేసుకోవాలని రోగులకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాహుల్, హెల్త్ సూపర్వైజర్ మంజూర్, గంగమణి, స్టాఫ్ నర్స్ ఇందిరా, సంతోష్, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది ఉన్నారు.



ఎన్టీఆర్‌కు 29వ వర్ధంతి నివాళి



తాడ్వాయి : కృష్ణాజీవాడిలో..



బోధన్‌లో..



ఎడపల్లి : జైతాపూర్‌లో..

నవతెలంగాణ-విలేకరుల బృందం

ఉమ్మడి జిల్లాలోని పలుచోట్ల ఎన్టీ రామారావు 29వ వర్ధంతిని శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తాడ్వాయి : మండలంలోని కృష్ణజీవాడీ గ్రామంలో ఎన్టీ రామారావు వర్ధంతి నిర్వహించినట్టు తెలుగుదేశం పార్టీ నాయకులు కమ్మరి రాజు తెలిపారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఓటు హక్కు విలువ తెలిపింది ఆయనేనని గుర్తు చేశారు. మండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీర్ల దత్తయ్య, పాల్వంచ సాయన్న, రాజ్‌కుమార్, నాగభూషణం, తదితరులున్నారు.

ఎడపల్లి : మండలంలోని జైతాపూర్ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జైతాపూర్ గ్రామస్తులు, ఆనాటి అభిమానులు, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మౌనం పాటించారు. ఈ సందర్భంగా జైతాపూర్ సహకార సంఘం అధ్యక్షులు, బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరటూరి సత్యనారాయణ మాట్లాడారు. ఎన్టీఆర్ చేసిన సేవలను ఆయన కొనియాడారు. నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల ప్రజలను ఆదుకోవడం కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : మాజీ సీఎం నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని ఆయన అభిమానులు, టీడీపీ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటాఖుర్దు, జాడిజమాల్‌పూర్, ఎరాజ్‌పల్లి గ్రామాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ సినీ రంగంలో రారాజుగా వెలుగొందుతూ ప్రజలకు సేవ చేయాలన్న తపనతో సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలలకే అధికారంలోకి వచ్చిన మహోన్నత శక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ అడ్హక్ కమిటీ కన్వీనర్ కోట గోపాల్‌రెడ్డి, సిహెచ్‌వీ హనుమంతరావు, పావులూరి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు ఈశ్వర్‌రావు, సుబ్బారావు, రామారావు, శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, గంగారం, సత్యనారాయణ, రావెళ్ల శ్రీనివాస్, భాస్కర్, సాయిబాబా సూరిబాబు, మోహన్ రావు, సచిన్ పటేల్, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

- మండల మాజీ అధ్యక్షుడు తూర్పు రాజులు



గాంధారి : పల్లెనిద్రలో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-గాంధారి/నాగిరెడ్డిపేట్

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ మండలాధ్యక్షుడు తూర్పు రాజులు అన్నారు. శనివారం మండలంలోని గుర్జాల్ పరిధిలోని బ్రహ్మణపల్లి గ్రామంలో గాంధారి మండల కో ఆర్డినేషన్ ఆధ్వర్యంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు తూర్పు రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి లైన్ రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంఘని బాబా, గాంధారి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బిస గణేష్, గాంధారి మండల కో ఆర్డినేటర్ నీళ్ల రవి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్రహ్మణపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోలిలింగాల్ గ్రామంలో పల్లెనిద్ర..

నాగిరెడ్డిపేట్ : మండలంలోని గోలిలింగాల గ్రామంలో శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పథకాలపై ఇంటింటికి తిరిగి వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్, సుధాకర్, మురళి గౌడ్, మోహన్‌రెడ్డి, శివకుమార్, పర్వతరావు, బాబు, పెంటరెడ్డి, వెంకన్న, షరీఫ్, మల్లేశం, లింగం తదితరులు పాల్గొన్నారు.



నాగిరెడ్డిపేట్ : గోలిలింగాలలో నాయకుల పల్లెనిద్ర

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్.. ఆడబిడ్డలకు వరం

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



చెక్కులు పంపీణీ చేస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-ఎడపల్లి

ఆడబిడ్డల పెండ్లిళ్లకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు వరం లాంటివని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రంలోని రఘుపతిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. గతంలో ఆడబిడ్డల పెండ్లిళ్ల చేయడానికి తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆడబిడ్డ పెండ్లిళ్ల కోసం రూ.లక్ష 1016 మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు. సమావేశంలో ఎడపల్లి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు పులి శ్రీనివాస్‌రావు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈరెంటి లింగం, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, జైతాపూర్ సహకార సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాక్సిన్ గడువు పరిశీలించాలి

నవతెలంగాణ-భిక్కనూర్(రాజంపేట్)

వ్యాక్సిన్ గడువు ఎప్పటికప్పుడు పరిశీలించాలని హెల్త్ సూపర్వైజర్ మంజూర్ వైద్య సిబ్బందికి సూచించారు. శనివారం రాజంపేట్ మండలంలోని పొందుర్తి గ్రామంలో గల సబ్ సెంటర్‌లో చిన్నారులకు అందజేస్తున్న వ్యాక్సిన్‌ను పరిశీలించారు. క్రమం తప్పకుండా టీకాలు వేసుకునే విధంగా చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంగీత, సూపర్వైజర్ గంగామణి, ఏఎన్ఎం యాదమ్మ, ఆశావర్కర్లు, వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ చేసిన ఎంఈఓ

నవతెలంగాణ-భిక్కనూర్(రాజంపేట్)

రాజంపేట్ మండలంలోని అన్నారం తండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఎంఈఓ పూర్ణచందర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యా బోధన, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధన, క్రమశిక్షణ, మెనూ ప్రకారం భోజనాన్ని అందించే వివరాలు తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్



ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని కొయ్య గుండు తండాకు చెందిన మోహన్ గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్ ఆధ్వర్యంలో తాండకు వెళ్లి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అన్ని విధాలుగా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్‌రావు ఆదేశానుసారం కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, లింగంపేట్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్, డైరెక్టర్ పుల్‌సింగ్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ నగేష్, యూత్ మండల అధ్యక్షుడు రాజు, లింగంపేట్ పట్టణ అధ్యక్షుడు ప్రసాద్‌గౌడ్, లింగంపేట్ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణగౌడ్, నాయకులు సలీం, శివలాల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలి

- సిహెచ్‌ఓ రుక్మిణి



మాట్లాడుతున్న సిహెచ్‌ఓ రుక్మిణి

నవతెలంగాణ-భిక్కనూర్

ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగే విధంగా చూడాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రుక్మిణి తెలిపారు. శనివారం పట్టణ కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆసుపత్రి పరిసరాలను, రికార్డులను, ఓపి, వ్యాక్సినేషన్ వివరాలు పరిశీలించారు. క్రమం తప్పకుండా చిన్నారులకు వేసే విధంగా వైద్య సిబ్బందికి సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దివ్య, హెచ్‌ఈవో వెంకటరమణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్లును ప్రారంభిస్తున్న నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని పొల్కంపేట్ గ్రామంలో శనివారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్ తెలిపారు. గ్రామంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉండడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించి ఎన్ఆర్ఈజీఎస్ కింద సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో సీసీ రోడ్డు పనులకు టెంకాయ కొట్టి పనులు ప్రారంభించారు. నిధులు మంజూరు చేయడంతో గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ నగేష్, కోఆర్డినేషన్ సభ్యులు వంజరి ఎల్లమయ్య, భాస్కర్‌గౌడ్, అశోక్, పొల్కంపేట్ గ్రామ మాజీ సర్పంచ్ నాగరాజ్, పొల్కంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజయ్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో ద్వితీయ బహుమతి

• గ్రామ అభివృద్ధి కమిటీకి కప్ అందజేసిన గ్రామయువకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జిల్లాస్థాయి వాలీబాల్ పోటీల్లో జక్రాన్‌పల్లి యువకులు ద్వితీయ బహుమతి సాధించారు. ధర్పల్లి మండలం స్వల్ప బండ తండాలో జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన యువకులు పాల్గొని ద్వితీయ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా శనివారం గ్రామ యువకులు గ్రామ అభివృద్ధి కమిటీకి కప్పును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులను గ్రామ అభివృద్ధి కమిటీ వారు అభినందించారు. కార్యక్రమంలో యువకులు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


వీడీసీకి కప్‌ను అందజేస్తున్న యవకులు

మాదక ద్రవ్యాల నూతన చట్టంపై అవగాహన

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాదక ద్రవ్యాల నూతన చట్టంపై డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ పి. లక్ష్మినర్సయ్య, అవగాహన కల్పించారు. శనివారం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలోని కోర్టులో విధులు నిర్వహిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా నూతనంగా అమలులోకి వచ్చిన మాదక ద్రవ్యాలను నూతన చట్టాల ద్వారా అరికట్టే చర్యల గురించి బాధితులకు, సాక్షులకు సాక్ష్యం ఇచ్చుటలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. సమావేశంలో జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పి. రాజేశ్వర్, రాజారెడ్డి, బంటు వసంత్, జి. శ్యాంరావు, నిమ్మ దామోధర్ రెడ్డి, శ్రీనివాస్ ఖాందేష్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు : జి. రామకృష్ణ, యం.డి. రహిముద్దిన్, భూసారపు రాజేష్ గౌడ్, చిదిరాల రాణి, అశోక్ శివరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లో చేరాలి

• రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధారణ గురుకుల - పాఠశాలల్లో విద్యార్థులు చేరాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సూచించారు. శనివారం తన రూరల్ క్యాంప్ కార్యాలయంలో గురుకుల ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2024-25 విద్యా సంవత్సరానికి గానూ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి నుంచి 9వ తరగతి ప్రవేశాల కోసం ఆసక్తి, అర్హత గల విద్యార్థులు టీజీసెట్ - 2025 కు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 4 నుంచి 8వ తరగతి వరకు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవటానికి అర్హులన్నారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణాలలో రూ.2 లక్షలు, గ్రామీణ ప్రాంతాలలో లక్షా యాభై వేల లోపు ఉండాలన్నారు. ఆసక్తి అర్హత కలిగిన విద్యార్థులు %ష్మిష్.ంష్తీవఱం.ఖఠ.ఱఅ% లేదా %ష్ట్రజూ:7/స్ట్రవ్.ఎస్ట్రప్ర.ప్రశీబ.ఱఅ% వెబ్సైట్ ద్వారా రూ.100 రుసుము చెల్లించి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్షలో సాధించిన మార్కులు, రోస్టర్ ఆధారంగా విద్యార్థుల ఎంపిక ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత గల విద్యార్థులు ఈనెల 31లోగా దరఖాస్తులు సమర్పించాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న నిర్వహించబడుతుందని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాధవిలత తెలిపారు.

ఎమ్మెల్యేను సన్మానించిన మాజీ వైస్ ఎంపీపీ దంపతులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేను మండల మాజీ వైస్ ఎంపీపీ దంపతులు శనివారం సన్మానించారు. మండలంలోని మోడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణ భూమి పూజకు వచ్చిన రూరల్ ఎమ్మెల్యేను శాలువాతో మాజీ వైస్ ఎంపీపీ దంపతులు జితేందర్ నాయక్ సన్మానించారు.

బాలయ్య కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని మనోహర్ బాద్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బాలయ్య కుటుంబాన్ని మండల మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ నాయక్, జక్రాన్‌పల్లి మాజీ ఎంపీటీసీ కట్పల్లి నర్సారెడ్డి శనివారం పరామర్శించారు. కాంగ్రెస్ నాయకుడు బాలయ్య తల్లి మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.

పసుపు బోర్డు ఏర్పాటు హామీ నేరవేర్చిన ఎంపీ అర్వింద్

బిజెపి మండల అధ్యక్షులు సత్యనారాయణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఎన్నికల సమయంలో రైతులకు పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నెరవేర్చారని ఇందల్ వాయి బిజెపి మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ అన్నారు.శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఎంపీ అర్వింద్, బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కుమార్ ల చిత్రపటాలకు బస్టాండ్ వద్ద పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఇందల్ వాయి మండల కేంద్రంలో బిజెపి మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసుకొని నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ ను బిజెపి మాజీ మండలాధ్యక్షుడు నయిాడి రాజన్న తోపాటు బీజేపీ శ్రేణులు ఆయనను శాలువా పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కేపీ రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు నాయుడు రాజన్న, మండల బిజెపి మహిళా అధ్యక్షురాలు సునీత, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల సర్వేను పగడ్బందీగా నిర్వహించాలి

డీఎల్పీఓ శివకృష్ణ


సర్వేను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

నవతెలంగాణ-ఏర్గట్ల


మండలకేంద్రంలో చేపడుతన్న రేషన్ కార్డుల సర్వేను శనివారం డీఎల్పీఓ శివకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండలంలో రేషన్ కార్డుల సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంపీఓ శివ చరణ్‌కు సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా చూడాలని అన్నారు. రేషన్ కార్డుకు అర్హులైన వ్యక్తులు సర్వే నిర్వహిస్తున్న సమయంలో అందుబాటులో లేకపోతే, గ్రామపంచాయతీ కార్యదర్శులను కలిసి వారి వివరాలను అందజేస్తే సరిపోతుందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాం లేకుండా చూస్తున్నాం

విద్యుత్ శాఖ డిఈ రాజేశ్వర్‌రావు

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రభుత్వ ఆదేశానుసారం కరెంటు సరఫరాలో అంతరాయాలు లేకుండా చూస్తున్నామని డిఈ రాజేశ్వరరావు అన్నారు. పట్టణంలోని 33 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మత్తులు శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.


సర్వేను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

కేంద్రం పసుపునకు మద్దతు ధర ప్రకటించాలి

- భూమిలేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి 12వేలు
- వ్యవసాయ భూములకే రైతుబంధు ఫ్యామిలీ డిజిటల్ కార్డ్స్ అందజేస్తాం
- 26న నాలుగు పథకాలను ప్రారంభిస్తాం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- మోడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి భూమి పూజ


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో మోడల్ ఇందిరమ్మ గృహ నిర్మాణానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి శనివారం భూమి పూజ చేశారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డ్స్ అందజేస్తామని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పసుపు కు మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఎంపీపీ చాంబర్లో ఎమ్మెల్యే భూపతిరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరయ్యాయన్నారు. 70 గజాల భూమిలో 400 స్క్వేర్ యాడ్ స్థలంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించడం జరుగుతుందన్నారు. రెండవ విడతలో భూమిలేని నిరుపేదలకు 120 గజాల్లో ఇల్లు కట్టిస్తామన్నారు. రిపబ్లిక్ డే రోజు 75 సంవత్సరాలు పురస్కరించుకొని ఈ నాలుగు స్కీంలను ఇవ్వబోతున్నామని తెలియజేశారు. వ్యవసాయ భూమిలేని కూలీలకు సంవత్సరానికి 12వేల రూపాయలు రెండు విడతలుగా అందజేస్తామన్నారు. వ్యవసాయానికి యోగ్యంగా ఉన్న భూమంతటికి రైతుబంధు అందజేస్తామన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు కింద 70 వేల కోట్లు అందజేసిందని, రైతుబంధుకు కమిటీని వేసి ఇప్పుడు వ్యవసాయానికి యోగ్యంగా ఉన్న భూమికి 21 వేల కోట్లను అందజేయనున్న మన్నారు. దీన్ని బట్టి చూస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం 30శాతం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ కరెంటు, వరి పంటకు బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తదితర పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డ్స్ అందజేస్తామన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డ్స్ ద్వారా అన్ని ప్రభుత్వాల పథకాలను అందజేసే విధంగా తయారు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లలో ఎంపికలో దుర్వినియోగం జరిగితే ప్రభుత్వ పథకాల్లో అవినీతి జరిగితే అధికారులు బాధ్యత వహిస్తారని అన్నారు. పది సంవత్సరాల నుంచి ఒక రేషన్ కార్డు ఇవ్వలేదని, దాదాపు పది లక్షల వరకు దరఖాస్తులు వచ్చాయని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేయడం కాదు గాని పసుపు రైతులకు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డును బోర్డు గానే ఉంచకుండా రైతులకు ప్రయోజనకరంగా మార్చాలని అన్నారు. అవినీతిపరులంటే కేవలం కేసీఆర్ కుటుంబ సభ్యులందన్నారు. ప్రస్తుతం కేసీఆర్ కుటుంబం బీసీల గురించి మాట్లాడుతుందని, వారు ప్రభుత్వంలో ఉన్నప్పుడు బీసీలకు ఎంత పర్సెంటు రిజర్వేషన్ ఇచ్చారని అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వబోతుందని తెలియజేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, ఐసిడిసిఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, మాజీ ఐసిడిసిఎంఎస్ చైర్మన్ సాయి రెడ్డి, జక్రాన్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బంగ్లా వసంతరావు, కాంగ్రెస్ పార్టీ నిజాంబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్, ఆర్మూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనుక రవి, మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారమే గడ్డం వెంకట్‌రెడ్డి నివాళి

• సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలోగల అంబేద్కర్ కాలనీలోని హమాలి యూనియన్ కార్యాలయంలో సిపిఐ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. గడ్డం. వెంకట్ రెడ్డి నాలుగవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు పి.సుధాకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ హాజరై మాట్లాడారు. గడ్డం.వెంకట్ రెడ్డి నిజామాబాద్ జిల్లాలో సిపిఐ, ఏఐటియుసి ఏర్పాటులో కీలకమైన కృషి చేశారని అన్నారు. సోవియట్ రష్యా వెళ్లి వచ్చారని అన్నారు. నేడు అధికారమే లక్ష్యంగా పాలకులు చేస్తున్న వాగ్దానాలపై నిరంతరం ప్రజల మధ్యన ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించినప్పుడే గడ్డం.వెంకట్ రెడ్డికి మనమిచ్చే నివాళ్ల అని తెలిపారు. జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు కావడం సంతోషకరమని అన్నారు. పసుపు బోర్డు ఏర్పాటుకు పోరాడిన ప్రతి ఒక్క రైతుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర మూడవ మహాసభల నిర్వహణకు నిజామాబాద్ జిల్లాలో ఆహ్వాన సంఘం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర.భూమయ్య, సిపిఐ నగర కార్యదర్శి వై.ఓమయ్య సిపిఐ జిల్లా నాయకులు ఏ.రాజేశ్వర్, కె.రాజన్న, మంద.స్వరూపరాణి, బి.రఘురాం,అంజలి, రంజిత్, పి నర్సింగ్ రావు, ఎం.సాయిలు, రాందాస్, మంద వెంకటేశ్వర్లు, సక్కి సురేష్, ఆలి ఇమ్రాన్ పాల్గొన్నారు.



వెంకట్‌రెడ్డికి నివాళ్ల అర్పిస్తున్న నాయకులు

అటవీ భూమి చదును చేస్తున్న ట్రాక్టర్ సీజ్

• కేసు నమోదు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అడవిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఒక ఎకరం వరకు భూమి చదును చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని రేంజ్ కార్యాలయానికి తరలించి సీజ్ చేసినట్లు ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి మోహన్ భట్ తెలిపారు. రేంజ్ కార్యాలయంలో ట్రాక్టర్ కు సంబంధించిన వివరా లను వెల్ల డించారు. ఇందల్ వాయి రేంజ్ పరిధిలోని ధర్పల్లి సెక్షన్ లోని గుడి తండా ముద్దుల్ అడవి ప్రాంతంలో శనివారం వేకువ జామున గుడి తండా కు చెందిన మెగావత్ రాందాస్ అదే తాండకు చెందిన మెగావత్ దేవిదాస్ ట్రాక్టర్ ను తీసుకొని అడవిలో ఒక ఎకరం వరకు ఆక్రమంగా భూమిని చదును చేస్తున్నారని ఇందల్ వాయి డిప్యూటీ రేంజ్ అధికారి తుకారం రాథోడ్‌కు సమాచారం వచ్చింది. వెంటనే సిబ్బందితో వెళ్లి ట్రాక్టర్‌తో చదును చేస్తుండగా పట్టుకొని రేంజ్ కార్యాలయానికి తరలించి ఉన్నతాధికారులకు విషయం వివరించామన్నారు. చదును చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసుకొని ట్రాక్టర్ ను సీజ్ చేశామని రాందాస్ పరారీలో ఉన్నాడని వివరించారు. ఈ దాడిలో హోన్నాజీపేట్ సెక్షన్ అధికారి భాస్కర్, బీట్ అధికారులు ఖదీర్, దిలీప్, ప్రశాంత్, బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

• ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-నవీపేట్

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, కౌన్సిలర్, వార్డు సభ్యుల స్థానాలను అధిక సంఖ్యలో కైవసం చేసుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళుతుందని గత ప్రభుత్వం చేసిన అస్థిరత పాలన వలన జరిగిన నష్టాన్ని సైతం పూడుస్తూ అభివృద్ధి దిశగా వెళుతున్న వైనాన్ని ప్రజల్లోకి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీసుకువెళ్లి స్థానిక సంస్థల్లో ఘన విజయాన్ని సాధించాలని కోరారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల సంక్షేమంపై దృష్టి సారించిందని అందులో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఎంతో కీలకంగా వ్యవహరించే నాయకుడని అటువంటి నాయకుడి సొంత మండలంలో స్థానిక సంస్థల్లో మంచి సేవ చేసే నాయకులను ఎన్నుకోవాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హంధాన్ అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



ప్రైవేటు కళాశాలల ఫీజు రీయిబంర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు ఉన్నత విద్యని అభ్యసించడం ఇబ్బందికరంగా మారుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 19 నెలల నుండి రీయిబంర్స్‌మెంట్ నిధులు రాకా విద్యార్థుల అవస్థలు పడుతున్నారని తెలిపారు. సంక్రాంతి తరువాత పోరాడుతామన్న బండి సంజయ్ ఎక్కడ...? అని, ఈ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు చేస్తదా... లేదా..? అని ప్రశ్నించారు. కనీసం ప్రతిపక్ష పార్టీలు కూడా విద్యార్థుల తరపున ఏమాత్రం మాట్లాడడం లేదని అన్నారు. ఫీజు రీయిబంర్స్‌మెంట్‌పైన బీఆర్ఎస్ మౌనం వీడాలని, 2023 జులై నెలలో ఫీజు రీయిబంర్స్‌మెంట్ కోసం గత ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు 14 నెలలైనా ఈ ప్రభుత్వం ఫీజు రీయిబంర్స్‌మెంట్ బకాయిలు ఒక్క రూపాయి కూడ విడుదల చెయ్యకపోవడం శోచనీయం అని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులనే ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు రాకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారని, రీయిబంర్స్‌మెంట్ డబ్బులు రాక కళాశాలలో ఆరు నెలలుగా సక్రమంగా తరగతులు నిర్వహించక "సిలబస్" పూర్తిగాక విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎలా చదువుకోవాలని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు.

రైతు చట్టాలను, రైతుల పై కేసులు ఉపసంహరించుకోలే

ఏకేఎంఎస్ జాతీయ నాయకులు ప్రసాద్

నవతెలంగాణ-మోపాల్

రైతు చట్టాలను వెనుక్కు తీసుకుంటామని, రైతుల పైన కేసులు ఉపసంహరించుకుంటామని

కేంద్రప్రభుత్వం హామీనిచ్చి ఉపసంహరించు కోకపోవడంతోనే మళ్లీ రైతులు ధర్నాకు వచ్చారని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితోని వెనక్కి తీసుకోవాలని ఏఐకెఎంఎస్ జాతీయ నాయకులు ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం మాధవ నగర్ లోని నర్సన్న కాలనీలో మహాసభలు నిర్వహించారు. కత్తుల మారుతి, పల్ల మల్లేష్ సభధ్యక్షులుగా ఏఐకెఎంఎస్ జాతీయ నాయకులు ప్రసాద్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి పార్లమెంటులో మెజార్టీ రైతులకు వ్యతిరేకమైన బిల్లును ప్రవేశపెట్టి హర్యానా, పంజాబ్ రాష్ట్రాల రైతులు ఢిల్లీలో మహాధర్నాను చేపట్టారన్నారు. దీంతో మోడీ ప్రభుత్వం దిగివచ్చి రైతు సంఘాల నాయకులతో చర్చలు జరిపి, ఆ చట్టాలను వెనుక్కు తీసుకుంటామని రైతు సంఘాల నాయకులకు హామీ ఇచ్చారని తెలిపారు. హామీలు అమలు చేయకపోవడంతో మళ్లీ ఢిల్లీలో రైతాంగం రెండు నెలలుగా ధర్నా చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను చిత్త శుద్ధితో అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో నిరుపేద కూలీలకు కూలీలకు జాబు కార్డు లేకున్నా 12 వేల రూపాయలు అమలు చేయాలని, రేషన్ కార్డులు, రైతు భరోసా ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ లీడర్లు అన్ని పార్టీలను కలుపుకొని పోయి అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కామెడీ ఉప్పలయ్య, తెలంగాణ రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు ఈర్ల పైడి, తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బామండ్ల రవీందర్, ఈ కారక్రమములో రైతులు కూలీలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రేపో మాపో జైలుకు కేటీఆర్

- ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం
- పసుపు బోర్డుపై పాలాభిషేకాల..?
- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రానున్న రోజుల్లో బీఆర్ ఎస్ పార్టీ పూర్తిగా కనుమరుగు కానున్నదని, ఈ కార్ రేస్ లో కేటీఆర్ రేపో మాపో జైలుకు వెళ్లడం ఖాయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబంలోని వారికే పదవులు వచ్చాయని, నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు దక్కలేవని విమర్శించారు. శనివారం డిచ్ పల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం ఏర్పాటై 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జనవరి 26 నుంచి నాలుగు సంక్షేమ పథకాలకు సీఎం రేవంత్ రెడ్డి అమలుకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. నాలుగేళ్లలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలకు 20వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. మొదటి విడతగా 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. ప్రస్తుతం లబ్దిదారుల గుర్తింపు సర్వే కొనసాగుతుందని, గ్రామ సభలు పూర్తికాగానే అర్హుల జాబితా ప్రకటిస్తారని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని మొదటి విడతలో ఇళ్లు రాని వారు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఇల్లులేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని అన్నారు. ఈ నెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం సాగు రైతులకు రైతు భరోసా, భూమిలేని వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత (రేషన్) కార్డులు అందజేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖలు రాయడం వల్లనే నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటైనట్లు తెలిపారు. వర్చువల్ ప్రారంభోత్సవానికి కేవలం బీజేపీ నాయకులను పిలిచి రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వకపోవడం విడ్డూరమని విమర్శించారు. నాలుగేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం జిల్లాలో స్పైసెస్ రీజనల్ కార్యాలయం ఏర్పాటు చేసినట్లు ఇప్పుడు కూడా కేవలం పేపర్లకు మాత్రమే పసుపు బోర్డు ఏర్పాటు చేసి వదిలేయవద్దని, పూర్తి స్థాయి కార్యాలయాన్ని ఏర్పాటు చేసి రైతులకు సేవలందించాలని అన్నారు. ఎంపీ అరవింద్ చిత్రపటానికి పాలభిషేకాలు చేయడం దేనికని ఇది వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. పసుపు బోర్డు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విశేష కృషి చేసి కేంద్రానికి పూర్తి సహకారం ఇస్తామని ఉత్తరం రాశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ ఛైర్మన్ తారాచంద్ నాయక్, ఏఎంసీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలసాని శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాదర్, మోత్కురి నవీన్ గౌడ్ ,నాయకులు కంచెట్టి గంగాధర్, వాసుబాబు, దర్మాగౌడ్, సాయిరెడ్డి, డాక్టర్ షాదుల్లా, డాక్టర్ జాహుర్, మండల కార్యదర్శి లచ్చమోల్ల దత్తాద్రి, రాజేశ్వర్, నరేష్, దేవకరుణ, ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు నిట్టుకిషన్ రావు, రమేష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

కొనసాగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని మినీ స్టేడియంలో ఎమ్మెల్యే కప్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా శనివారం రెండు టీంలు పాల్గొన్నాయి. గోవిందు పేట్ - 11 అంకాపూర్ రెడ్డీస్‌తో తలపడగా అంకాపూర్ రెడ్డిస్ విన్నర్ కాగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా శ్రావణ్ రెండవ మ్యాచ్ లో సైదాబాద్ వసీం - 11 మరియు భీంగల్ ప్రసాద్ - 11 తో తలపడగా సైదాబాద్ వాసిం - 11 విన్నర్ కాగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా సాయి నిలిచాడు .వీరికి 16వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ భర్త, బిజెపి నాయకులు సుంకరి రంగన్న , సిద్ధి వినాయక ఎయిర్ టికేటింగ్ ప్రొప్రైటర్ గాజం మహేందర్ లు విచ్చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీలను అందించార. నిర్వాహకులుగా జెస్సు అనిల్ కుమార్, మందుల బాలు, బాశెట్టి రాజ్ కుమార్, ఉదయ్ గౌడ్, పీర్ సింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

స.హ.చట్టం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

సమాచార హక్కు చట్ట పరిరక్షణ 2025 క్యాలెండర్‌ను ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు శనివారం ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరికీ అవసరమన్నారు. ఈ చట్టం సామాన్యుల నుంచి మొదలుకొని అన్ని వర్గాల ప్రజలకు ఎంతో దోహదపడుతుందన్నారు. స.హ.చట్టం గురించి గ్రామాల్లో అవగాహన కల్పించినట్టు తెలిపారు. ప్రజల్లో మరింత అవగాహన కల్పించేలా పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు. అనంతరం సహా చట్టం రాష్ట్ర డైరెక్టర్ డి.ఎస్.పి.ని శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం, కామారెడ్డి జిల్లా సలహాదారులు షేక్ మాధర్ భాష, దండుగుల లింగమయ్య, మోహన్‌రెడ్డి, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తరలించే ప్రయత్నం మానుకోవాలి

నవతెలంగాణ-బోధన్


నిరసన చేస్తున్న నాయకులు

బోధన్‌లో ప్రసిద్ధిగాంచిన నిజాంషుగర్ ఫ్యాక్టరీని రెంజల్, తాడ్‌బిలోలి ప్రాంతానికి తరలిస్తున్నట్టు చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఫ్యాక్టరీ ఎదుట నిరసన చేపట్టి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాక్టరీ తరలిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నందున దానిని ఖండిస్తున్నామన్నారు. ఫ్యాక్టరీ లేఆఫ్ అయినప్పటి నుంచి కార్మికులకు నేటి వరకు వేతనాలు ఇవ్వాలన్నారు. ఫ్యాక్టరీని మరమ్మతులు చేసి ఇక్కడే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వేతన బకాయిలను వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మజ్దూర్ సభ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.ఉపేందర్, కార్మిక నాయకులు రవిశంకర్ గౌడ్, ఎం.శ్రీనివాస్, టీ బాలకృష్ణ, దాసు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎల్లప్పుడూ పేదల పక్షమే

- ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ
- ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కామారెడ్డి

కాంగ్రెస్ పార్టీ అప్పుడు ఇప్పుడు పేదల పక్షమే ఉంటుందని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. శనివారం కామారెడ్డి పట్టణంలోని జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్)26 చెక్కులను దాదాపు ఒక కోటి 60 లక్షల రూపాయలు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలో శనివారం దాదాపు 26 మందికి సీఎం సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేయించినట్టు తెలిపారు. అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చేరి వైద్యం చేయించుకొని అప్పుల పాలైన వారికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఎల్‌ఓసి సరైన సమయంలో అందక ఎంతోమంది సరైన పత్రాలు సమయానికి అందక ఇబ్బంది పడుతున్నారని, సర్వే అనంతరం డిజిటల్ హెల్త్ కార్డు అందించి 10 లక్షల వరకు నిమ్స్ ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందిస్తామన్నారు. జనవరి 26 తర్వాత ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామని తెలిపారు. రుణమాఫీ చేసి చూపించామని, రైతు భరోసా త్వరలో అందించనున్నామని, మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అమలవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ అంజాత్, కారంగుల అశోక్ రెడ్డి, ఐరేని సందీప్, తేజపు ప్రసాద్, రాజాగౌడ్, లక్కపతిని గంగాధర్, శ్యామ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


చెక్కులను పంపిణీ చేస్తున్న షబ్బీర్ అలీ

ఆభరణాలు దొంగిలించి.. ఆపై హత్య

- సొంత మేనత్తనే హతమార్చిన అల్లుడు
- వివరాలు వెల్లడించిన బాన్సువాడ రూరల్ సీఐ రాజేష్


వివరాలు వెల్లడిస్తున్న బాన్సువాడ రూరల్ సీఐ

నవతెలంగాణ-పిట్లం

తాగుడుకు బానిసై బంగారు ఆభరణాలను దొంగిలించి సొంత మేనత్తనే హత్య చేసిన వైనం మండలంలోని చిన్నకొడప్‌గల్ గ్రామంలో వెలుగు చూసింది. శుక్రవారం రాత్రి బాన్సువాడ రూరల్ సీఐ రాజేష్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన కథనం మేరకు మండలంలోని చిన్నకొడప్‌గల్ గ్రామంలో ఈనెల 16న గొరిగే సత్తవ్వ (55) అనుమానస్పద స్థితిలో మృతిచెందగా.. పోలీసులు తమ సిబ్బందితో దర్యాప్తు నిర్వహించారు. సత్తెవ్వ మేనల్లుడైన గోరిగే రవి (25)ని పట్టుకుని విచారించగా.. తాగటానికి డబ్బులు అవసరమైనందున బంగారు ఆభరణాలు దొంగిలించి హత్య చేసినట్లు అంగీకరించాడు. దీంతో పోలీసులు అతనిని మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల గొంతుక నవతెలంగాణ

- కామారెడ్డి ఏఎస్పీ చైతన్యరెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి



నవతెలంగాణ డైరీ ఆవిష్కరణ

పేదల గొంతుక నవతెలంగాణ అని కామారెడ్డి ఏఎస్పీ చైతన్యరెడ్డి అన్నారు. శనివారం ఏఎస్పీ తన కార్యాలయంలో నవతెలంగాణ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాశక్తి నుంచి నవతెలంగాణ వరకు పేదల గొంతుకగా నిలబడు తుందన్నారు. పేదల కష్టాలను, కార్మికుల సమస్యలను వెలికి తీయడం పరిష్కరించడంలో నవతెలంగాణ ముందుండి వారికి అన్ని సమయాల్లో సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. మహిళలకు కావాల్సిన కథనాలను అందించడంలో నవతెలంగాణ తన ప్రత్యేకతను చాటుకుంటుందని అన్నారు. అలాగే కామారెడ్డి ఆర్‌డిఓ రంగనాథరావు సైతం తన కార్యాలయంలో నవతెలంగాణ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ కామారెడ్డి రిపోర్టర్ మోహన్, ఆర్డీవో సూపరింటెండెంట్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక అభివృద్ధి

నవతెలంగాణ-భిక్కనూర్(రాజంపేట్)

స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రజలు ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని ఐకెపి ఎపిఎం సాయిలు తెలిపారు. శనివారం రాజంపేట్ మండలంలోని పెద్దాయిపల్లి, శివాయిపల్లి గ్రామాలలో నూతన స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేశారు. సంఘం సభ్యులు రుణాలు సకాలంలో చెల్లించి సంఘాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు శ్రీనివాస్, రమేష్, వివో అధ్యక్షులు, వివోఏలు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లల గుర్తింపు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఎక్కపల్లి తండాలో మండల విద్యాధికారి ఆదేశానుసారం శనివారం బడిబయట పిల్లలను గుర్తించినట్టు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రాజు తెలిపారు. బడి బయట పిల్లల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఎక్కపల్లి తండాలో బడి బయట పిల్లలు ఉన్నారని సమాచారం రావడంతో సమాచారం మేరకు తాండకు వెళ్లి బడి బయట పిల్లలను గుర్తించారు. నాలుగు నెలల నుంచి పాఠశాలను మానివేయడంతో అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. సమీపంలోని పాఠశాలలో చేర్పించినట్టు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు ఉన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

నవతెలంగాణ-బోధన్



లీగల్ సర్వీసెస్ యూనిటీ ఫర్ చిల్డ్రన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం బాల్య వివాహాలపై ప్రముఖ న్యాయవాది హన్మంత్‌రావు ప్రజలకు అవగాహన కల్పించారు. బోధన్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా వివిధ చట్టాలపై, ప్రజలకు ఉన్న హక్కులపై ఆయన వివరించారు. దైనందిన జీవితంలో క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో ఈ అవగాహన వలన మేలు జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహాల రద్దు చట్టం, బాలల హక్కులు, బాల్య వివాహాలు నిషేధంపై రిసోర్స్ పర్సన్ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ కోఆర్డినేటర్ మాధురి, బోధన్ పిఆర్పి శ్రీనివాస్, పద్మసింగ్, రమణ, సుజాత కమ్యూనిటీ మెడిటేషన్ మెంబర్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోటయ్య క్యాంప్‌లో 'డబుల్' ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) నాయకుల డిమాండ్

నవతెలంగాణ-వర్ని

మండలంలోని కోటయ్య క్యాంపులో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరితగతిన పూర్తిచేసి, అర్హులైన నిరుపేద ప్రజలకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను శనివారం సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, మేకల మల్లేష్ స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నన్నేసాబ్ మాట్లాడుతూ సుమారు మూడేండ్లు దాటుతున్నా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమని మండిపడ్డారు. పనుల్లో నాణ్యత లోపిస్తుందని అన్నారు. వెంటనే ఇండ్లను పూర్తి చేసి, అర్హులను ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుశీల, గంగా, లక్ష్మి, ఎలీషా, మారుతి తదితరులు పాల్గొన్నారు.


ఇండ్లను పరిశీలిస్తున్న నాయకులు

డబ్బులకు, డప్పులకు మధ్యన పోరు

- విజయవంతం చేయాలి
- ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ మంథని సామెల్ మాదిగ

నవతెలంగాణ-కామారెడ్డి


మాట్లాడుతున్న మంథని సామెల్ మాదిగ

డబ్బులకు డప్పులకు జరుగుతున్న పోరులో తాడోపేడో తేల్చుకునేందుకే ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ వెయ్యి గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమాన్ని డిసెంబర్ 7న ఏర్పాటు చేశారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్తపై ఉందని జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి మంథని సామెల్ మాదిగ అన్నారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాలలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 25న కామారెడ్డి జిల్లాకు మందకృష్ణ మాదిగ రానున్నారని, దానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందని అన్నారు. ఒక వర్గం నుండి మరో వర్గానికి జరుగుతున్న పోరులో తమ సత్తాను చాటి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గ్రామగ్రామాలలో మాదిగలను చైతన్యవంతం చేయాలని సూచించారు. లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కార్యక్రమానికి ప్రతి ఒక భుజానికి ఒక డప్పు సంకన వేసుకొని సమావేశానికి హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈపాటికి మండలాలలో నియోజకవర్గాలలో సన్నాహక కార్యక్రమాలు నిర్వహించామని, ఇంకా పూర్తి కమిటీలను ఏర్పాటు చేసి ఫిబ్రవరి 7న పూర్తిగా కమిటీలు ఏర్పాటు చేసి హైదరాబాద్ తరలించే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బట్టు వెంకట్ రాములు, మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, సీనియర్ నాయకులు కుంటోళ్ల యాదయ్య, గోరుగల్లు బాలరాజు, కొత్తల్ల యాదగిరి, బీఎస్పీ జిల్లా మాజీ అధ్యక్షులు బాలరాజు, గడ్డం సంపత్, సాయిలు, రమేష్, పురుషోత్తం, రాజనర్సయ్య, బట్టు నరేష్, దాకయ్య, గణేష్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి దివ్యాంగుల సహాయ ఉపకరణముల శిబిరాలు

నవతెలంగాణ-నిజాంసాగర్

ఈ నెల 21వ తేదీ నుంచి 24 వరకు నియోజకవర్గాల వారీగా దివ్యాంగులకు సహాయ ఉపకరణములు అందజేసేందుకు శిబిరాలు నిర్వహించనున్నట్టు మహిళ శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారిని సౌభాగ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 21న కామారెడ్డిలోని కిరాణా వర్తక సంక్షేమ సంఘంలో, 22న ఎల్లారెడ్డిలోని మార్కెట్ కమిటీ యార్డులో, 23న జుక్కల్ నియోజకవర్గ దివ్యాంగులకు సహాయ ఉపకరణముల శిబిరమును బిచ్కుంద రైతు వేదికలో, 24న బాన్సువాడలోని అంబేద్కర్ భవన్‌నందు నిర్వహించనున్నట్టు తెలిపారు.

మహిళ, శిశు, దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అలాగే అలింకో సంస్థ ద్వారా దివ్యాంగుల సహాయ ఉపకరణముల శిబిరం నిర్వహించ నున్నట్టు పేర్కొన్నారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్, మూడు చక్రాల రిక్షా, వీల్ చెర్, కృత్రిమ అవయవాలు ఇవ్వబడునని తెలిపారు. మూగ, చెవిటి వారికి హియరింగ్ ఎడ్స్, అంధులకు చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక మానసిక దివ్యాంగుల కిట్ ఇవ్వనున్నట్టు పేర్కొన్నారు. ఈ రకమైన దివ్యాంగులు శిబిరంలో పాల్గొని సదుపాయం పొందాలని సూచించారు. దివ్యాంగులు యూడి ఐడి కార్డు, యూడి ఐడి కార్డు నమోదు రషీద్ జిరాక్స్, సదరం వైద్య ధ్రువపత్రం, మెడికల్ బోర్డు లేదా అఫ్లికేట్ మెడికల్ వారు జారీ చేసిన వైద్య ధ్రువీకరణ పత్రం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, సంబంధిత తహసీల్దార్ జారీ చేసిన ఆదాయ ధ్రువపత్రం జిరాక్స్ తీసుకురావాలని సూచించారు. నెలసరి ఆదాయం రూ.22,500 కంటే ఎక్కువ ఉండవద్దని, దరఖాస్తు దారుని ఒక వయసు 16 సంవత్సరాల కంటే తక్కువ ఉండకూడదని పేర్కొన్నారు.

వేతనాలు చెల్లించాలి

- మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో వినతి

నవతెలంగాణ-కామారెడ్డి

వేతనాలు చెల్లించాలని మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం కామారెడ్డి జిల్లా పరిపాలన అధికారి సహిద్ అహ్మద్ మసూర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న మండల ఆస్పత్రులలో రెండు నెలలు వేతనాలు ఎల్లారెడ్డి, బాన్సువాడలో నాలుగు నెలలు వేతనాలు ఇవ్వవలసి ఉందన్నారు. ప్రధానంగా బాన్సువాడ, ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రాల్లో నిరుపేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, వారికి అనేక రకాలకు సంబంధించిన పనులు నిర్వహిస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు పనిభారంతో పాటు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎల్.దశరథ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి.బాలరాజు, కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి జిల్లా అధ్యక్షురాలు కే రేణుక, కార్మికులు గంగారం, కాశీరావు, సురేఖ, సాయిబాబా, కళ్యాణి, సంగీత, శారద, పోషవ్వ, మహేందర్, సాయిలు, సాయిబాబా, గంగారం తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన

- ఆర్బిఐ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఉమ్మడి మండలంలోని డోంగ్లి మండల పరిధిలోని ధోతీ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం బిచ్కుంద స్వచ్ఛంద సేవా సంస్థ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్మిషన్ ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో ఆర్బిఐ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. బ్యాంకు అందించే సేవలు, సైబర్ మోసాలపైన, ఏటీఎం వాడడం వల్ల ఉపయోగాలు, డిజిటల్ పేమెంట్, బీమా పథకాలు, పిఎంఎస్‌బివై, పిఎంజేజేబివై, అటల్ పెన్షన్, సుకన్య సమృద్ధి యోజన, బ్యాంకింగ్ అంబుడ్స్‌మెన్‌పై ఫిర్యాదు చేసే విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ ఎస్సై విజయ్ కొండ, పోలీసు సిబ్బంది, ఎస్ఎస్‌టి కౌన్సిలర్ ముఖేష్, రవికుమార్, రవీందర్, ధోతి గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచిత శిక్షణ

- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి

నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, హైదరాబాద్ ద్వారా, గ్రూప్-1 ప్రిలిమ్స్, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు, బ్యాంకింగ్ మొదలగు పోటీ పరీక్షల కొరకు సన్నద్ధమవుతున్న మైనారిటీ అభ్యర్థులకు బేసిక్ ఫౌండేషన్ కోర్సునందు (4) నెలల ఉచిత శిక్షణ అందించనున్నారని, అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీ విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి టి.దయానంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సిలు) తమ దరఖాస్తుతో పాటు ఆధార్‌కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, డిగ్రీ మార్క్స్ మెమో, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు (2) మొదలగు ధృవపత్రాలతో తేది 15/02/2025 లోపు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం కామారెడ్డి జిల్లా, కొత్త కలెక్టరేట్ 2వ అంతస్తు రూమ్ నెం.222లో లేదా 8096973346 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

నవతెలంగాణ-కామారెడ్డి

బీసీల అభ్యున్నతి, సంక్షేమం విషయంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకోవాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌కు రేవంత్ సర్కార్ కట్టుబడి ఉండాలని తెలంగాణ బీసీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాముని సుదర్శన్ నేత అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో హైదరాబాద్ కాచిగూడలోని హోటల్ అభినందన గ్రాండ్లో జరిగిన బీసీ మేధావుల సదస్సులో కాముని సుదర్శన్ నేత పాల్గొని మాట్లాడారు. అధ్యాపకుల సమస్యలు, గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. శాసన సభా ఎన్నికలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎన్నో హామీలు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు. అన్ని రంగాల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో జనాభా దామాషా బీసీలకు సరైన అవకాశాలు దక్కడం లేదన్నారు. ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు అందించాలి

- డీఎస్ఓను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రామారెడ్డి

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందేలా కృషి చేయాలని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గిరెడ్డి మహేందర్ రెడ్డి కోరారు. శనివారం డి.ఎస్.ఓ మల్లికార్జున బాబును కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేషన్ కార్డు లేని వారు అధైర్య పడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందించే బాధ్యత ప్రభుత్వానిదని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రగోతం రెడ్డి, పోతుల చిన్న భాస్కర్‌రెడ్డి, మద్దికుంట దయానంద్ తదితరులున్నారు.

కౌమార దశపై అవగాహన

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని కుప్రియాల్ గ్రామంలో శనివారం వర్డ్ (ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్) సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌమార దశ శిక్షణ కార్యక్రమంలో భాగంగా 8, 9, 10వ తరగతులకు చెందిన బాలురకు, బాలికలకు గతంలో బోధించిన 4 సెషన్స్‌కు సంబంధించిన అంశాలు కౌమార దశ వచ్చే మార్పులు, వ్యక్తిగత పరిశుభ్రత, ఋతుచక్రం, లైంగిక ఆరోగ్యం, లైంగిక వ్యాధులు, రక్తహీనత, పౌష్టికాహారం, హెచ్ఐవీ ఎయిడ్స్, పిల్లలు, మహిళలకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వర్డ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఎం.సి రాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సర్వే పరిశీలన

నవతెలంగాణ-మద్నూర్/పొతంగల్

మండలంలోని సుల్తాన్‌పేట్ గ్రామంలో నిర్వహిస్తున్న రైతు భరోసా సాగు భూముల సర్వేను తహసీల్దార్ ఎండి ముజీబ్ తనిఖీ చేశారు. భూ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఈఓ శివలింగ, రెవెన్యూ అధికారులు రవికుమార్, హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

పొతంగల్ : మండల కేంద్రంలో రైతు భరోసా సర్వేను తహసీల్దార్, మండల వ్యవసాయాధికారి నిశిత, జూనియర్ అసిస్టెంట్ తదితరులు పరిశీలించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములను గుర్తించాలని సూచించారు.